ప్రజాశక్తి

మంగళవారం 27 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడలో బైక్ ర్యాలీ

డబ్ల్యుటిఒ ఒప్పందాలపై

నిరసనాగ్రహం

ట్రాక్టర్, బైక్ ర్యాలీలు, ధర్నాలు

ప్రపంచ వాణిజ్య సంస్థతో దేశానికి నష్టం చేసే ఒప్పందాలను చేయవద్దని రైతు కార్మిక సంఘాల నేతలు కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందాలు ప్రజానీకానికి, రైతులకు, కార్మికులకు తీవ్ర నష్టం చేస్తాయని హెచ్చరించారు. వ్యవసాయ రంగంలో వాణిజ్య సంస్థల ప్రవేశాన్ని, డబ్ల్యుటిఒ ఒప్పందాలను వ్యతిరేకిస్తూ, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించేలా చట్టం చేయాలని కోరుతూ సోమవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఆందోళనలు నిర్వహించారు. రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో పాత బస్టాండ్ నుండి లెనిన్ సెంటరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. నందిగామలో బైక్ ర్యాలీ చేశారు. మైలవరం, తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, వత్సవాయిల్లో నిరసనలు తెలిపారు. అలాగే కృష్ణాజిల్లా గన్నవరం, చల్లపల్లిల్లో ట్రాక్టర్ ర్యాలీలు, మచిలీపట్నం, గుడివాడల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. మొవ్వ మండలం నిడుమోలు, బంటుమిల్లిల్లో నిరసనలు తెలిపారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

చల్లపల్లిలో ట్రాక్టర్ ర్యాలీ

బల ప్రదర్శన

మైలవరంలో వసంత రాకను వ్యతిరేకిస్తూ ఉమా ప్రదర్శన

అవనిగడ్డ సీటు బుద్ధప్రసాద్‌కే ఇవ్వాలని తీర్మానం

మైలవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దేవినేని ఉమా

ప్రజాశక్తి-మైలవరం, మోపిదేవి : సీట్లు రాని టిడిపి నేతలు బల ప్రదర్శనలకు దిగుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం, కృష్ణాజిల్లా అవనిగడ్డలో టిడిపి నేతల పరిస్థితి గందరగోళంగా మారడంతో వివిధ రూపాల్లో తమ బలాన్ని ప్రదర్శించి అధిష్టానం నుండి సానుభూతిని పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఆదిలోనే హంసపాదు ఎదురైనట్లు మైలవరం సిట్టింగ్ ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ టిడిపిలో చేరకముందే ఆ పార్టీ శ్రేణుల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైలవరం ప్రభుత్వాస్పత్రిలో మృతిచెందిన టిడిపి కార్యకర్త మృతదేహాన్ని సోమవారం మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం మండలాలకు చెందిన వందలాది మంది టిడిపి శ్రేణులతో కలిసి మైలవరం పొందుగల రోడ్డులోని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంచాయతీ సెంటర్లో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సమయంలో టిడిపి శ్రేణులు "దేవినేని ఉమా నాయకత్వం వర్ధిల్లాలి, వసంత డౌన్‌డౌన్" అంటూ గట్టిగా నినాదాలు చేశారు. వైసిపి నుండి వస్తున్న సిట్టింగ్ ఎంఎల్ఎ వసంత తమపై తప్పుడు కేసులు పెట్టారని, ఇప్పుడు వచ్చి తమనెత్తిపై కూర్చుంటానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే టిడిపి అభ్యర్థుల మొదటి విడత జాబితాలో మైలవరం నుండి దేవినేని ఉమా పేరు లేదు. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు ఆదివారం తాడేపల్లిలోని తన నివాసానికి ఉమాను పిలిపించుకొని మాట్లాడి ఆయనను బుజ్జగించినట్లు ప్రచారం జరిగింది. మరోవైపు ఉమాను పక్కనపెట్టి మైలవరం సీటును తనకు కేటాయించేందుకు టిడిపి అధిష్టానం హామీ ఇచ్చిందని వసంత అనుచరులు ప్రచారం చేశారు. అంతేగామ మైలవరంలోని పలువురు టిడిపి ప్రముఖులను సోమవారం వసంత కష్ణ ప్రసాద్ కలిశారు. ఈలోగా దేవినేని ఉమా బల ప్రదర్శనకు దిగడం చర్చనీయాంశంగా మారింది.

బుద్ధప్రసాద్‌కే ఇవ్వాలి : అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి నేతల తీర్మానం

మోపిదేవిలో అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు సోమవారం సమావేశం నిర్వహించారు. మచిలీపట్నం ఎంపీ సీటు జనసేనకు ఇస్తున్న నేపథ్యంలో అవనిగడ్డ సీటును టిడిపికి ఇవ్వాలని ఆ పార్టీకి చెందిన నియోజకవర్గ నేతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ను కలిసి మండలి బుద్ధప్రసాద్ (మిగతా 6లో)

ఉమాతో కలిసి పని చేసేందుకు సిద్ధం : వసంత

ప్రజాశక్తి-నందిగామ : మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి పని చేయడానికి తాను సిద్ధమని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం ఐతవరంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో టిడిపిలో చేయనున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గాన్ని అభివద్ధి చేశానని చెప్పారు. మైలవరంలో టిడిపి నాయకులను కలుపుకొని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు.

మైలవరం వసంతకేనా ?

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి రాజకీయాలు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ స్థానాన్ని దక్కించుకోవడం కోసం మాజీ మంత్రి దేవినేని ఉమా, సిట్టింగ్ వైసిపి ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ పోటీపడుతున్నారు. నువ్వా నేనా అన్నట్లు నెలకొన్న ఈ పోటీలో దేవినేని ఉమా కంటే వసంత కృష్ణప్రసాద్ ముందంజలో ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ దఫా దేవినేని ఉమాకు మైలవరం స్థానం దక్కకపోవచ్చనే టాక్ ఆ పార్టీ శ్రేణుల్లో నడుస్తోంది. వసంత కృష్ణప్రసాద్‌ను టిడిపిలోకి తీసుకొచ్చి టికెట్ కట్టబెట్టాలనే ఆలోచనలు ఆ పార్టీ పెద్దలు చేస్తున్నట్లు సమాచారం. రెండు రోజుల్లో వసంత కృష్ణప్రసాద్ తన అనుచరగణంతో టిడిపిలోకి వెళ్లనున్నట్లు తెలిసింది. ఇదే విషయాన్ని ఆయన సోమవారం బహిరంగంగానే వెల్లడించారు. తొలుత ఈసారి కూడా దేవినేని ఉమానే టిడిపి అభ్యర్థిగా (మిగతా 6లో)

మనోభావాలను దెబ్బతీసేలా శ్మశానాల అభివృద్ధి తగదు

ఇండియా వేదిక నేతలు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ఖబరస్తాన్, శ్మశాన వాటికల అభివద్ధి ఇంతకాలం గాలికొదిలేసి, హడావుడిగా అభివద్ధి పేరుతో చేపట్టిన చర్యలు మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయని పలువురు నేతలు విమర్శించారు. ఓట్ల కోసమే ఖబరస్థాన్ అభివద్ధి గుర్తుకొచ్చిందా? గత ఐదేళ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. వాంబే కాలనీలోని ముస్లిం శ్మశాన వాటికను ఇండియా వేదికలోని పలువురు నేతలు సోమవారం పరిశీలించారు. శ్మశానవాటిక అభివద్ధి పేరుతో సమాధులను మిషన్లతో తొలగిస్తూ మైనార్టీల మనోభావాలను అధికార పార్టీ వైసిపి దెబ్బతీసిందని సిపిఎం రాష్ట్ర (మిగతా 6లో)

ముస్లిం శ్మశానవాటికను పరిశీలిస్తున్న బాబూరావు, కాశీనాథ్, కోటేశ్వరరావు తదితరులు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎలు

29న పామర్రులో సిఎం పర్యటన

విద్యా దీవెన నిధులు జమకు సన్నాహాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఈనెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్, డిగ్రీ తదితర కోర్సుల విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పథకం కింద ఫీజు పూర్తిగా తిరిగి చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో 2023 - 24 సంవత్సరానికి విద్యా దీవెన పథకాన్ని ముఖ్యమంత్రి పామర్రులో ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో సిఎం పర్యటన ఏర్పాట్లపై సోమవారం కలెక్టర్ పి రాజాబాబు... మాజీ మంత్రి, (మిగతా 6లో)

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

విద్యార్హత: ఇంటర్, ఆ పైన..

విలేకరులు కావాల్సిన కేంద్రాలు:

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- పామర్రు
- నాగాయలంక
- గూడూరు
- కృత్తివెన్ను
- నందివాడ

ప్రాథమిక అర్హతలు :
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

ఎంసి వైస్ చైర్మన్ శేషగిరిరావుకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా నియమితు లైన గుండ బోయిన పాలెం గ్రామ వైసిపి నాయకులు గూడపాటి శేషగిరి రావును నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గంపలగూడెం : కొనిజర్ల గ్రామానికి చెందిన మన్నేపల్లి వెంకట కృష్ణ (కన్న) ఆదివారం రాత్రి టిడిపిలో చేరారు. తిరువూరు టిడిపి అభ్యర్థి కె.శ్రీనివాసరావు కొనిజర్ల పర్యటన భాగంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. నియోజకవర్గ వైసిపి యూత్ అధ్యక్షునిగా, పనిచేసిన కన్నా కొంతకాలంగా, ఆ పార్టీకి దూరంగా ఉన్నట్లు తెలిసింది. ఈ సందర్భంలో సొసైటీ ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీనివాసరావు, వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావుతో పాటు జె.నాగరాజు, నరేష్‌లున్నారు.

కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో వైసిపికి షాక్ తగిలింది. నిన్నటి వరకు వైసిపిలో గ్రామంలో చక్రం తిప్పిన నాయకులు నేడు టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ గుదే రంగారావు కుటుంబ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త గుదే బుజ్జి ఆయన సోదరుడు గుదే చిన్ని, గుదే వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు బండ్లమూడి చౌదరిరావు తదితరులు సోమవారం పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథితో కలిసి మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు కత్తుల రమేష్, షేక్ ఉద్దండు, తదితరులతో పాటు మరికొన్ని కుటుంబాలు అధికార వైసిపిని వీడి మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహరావు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్‌ల ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ కోశాధికారి, సమక్షంలో టిడిపిలో చేరారు. కేశినేని శివనాద్ (చిన్ని), శ్రీరాం తాతయ్య పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

టిడిపిని వీడి సొంతగూటికి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: కొన్ని అనివార్య కారణాలతో వైసిపిని వీడి టిడిపిలో చేరానని, తిరిగి సొంతగూటికి వచ్చానని అనుమంచిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాతకోటి కళ్యాణ్ బాబు చెప్పారు. సోమవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో జగ్గయ్యపేట మండల పార్టీ ఆధ్వర్యంలో పాతకోటి కళ్యాణ్ బాబు తిరిగి వైసిపిలోకి చేరారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

వెంకట్‌కు పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కౌన్సిలర్ నకరికంటి వెంకట్‌ను విలియంపేటలోని ఆయన నివాసంలో సోమవారం దళితనాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25న 'దళితుల పిలుపు తాతయ్య గెలుపు' అనే కార్యక్రమంలో భాగంగా శ్రీరాం రాజగోపాల్ నివాసం నుండి దళితులు ర్యాలీగా శుభమస్తు ఫంక్షన్ హాల్‌కు వెళ్లే మార్గమధ్యంలో కన్యాకుమారి పాన్‌షాప్ బలుసుపాడు సర్కిల్‌లో అటుగా వస్తున్న స్థానిక ఒక ఎంఎల్‌ఎ టిడిపి దళితుల ర్యాలీకి అడ్డంగా తన కారును నిలిపి వారి అనుచరులతో కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. కొంతదూరం ర్యాలీ కొనసాగిన తరువాత బుధవాడ గ్రామానికి చెందిన రాంబాబును వైసిపి నాయకులు అనవసరంగా కొట్టడంతో అక్కడున్నటువంటి మున్సిపల్ కౌన్సిలర్ నకిరికంటి వెంకట్ వారిని సర్దుబాటు చేసే ప్రయత్నంలో వైసిపి నాయకులు వెంటక్‌పై కర్రలతో దాడి చేశారని తెలిపారు. ఈ వివాదంలో గాయపడిన వెంకట్‌ను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జామ ఆనందరావు, మారేపల్లి భాష, పొట్టపొంగు బాబురావు, కారుపాటి డేవిడ్, బొబ్బిళ్ళపాటి ప్రసాద్, అన్నెపాక దుర్గ మహేశ్వర రావు, యంగ్రాతి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన

ప్రజాశక్తి విసన్నపేట : మైలవరం ఎసిపి ఎస్.మురళీమోహన్ విసన్నపేట పోలీస్ స్టేషన్‌ను సోమవారం తనిఖీ చేశారు. సిబ్బందికి రాబోయే ఎన్నికల విధుల గురించి తగు సూచనలు చేశారు. అనంతరం మండలంలో ఉన్న పోలింగ్ ప్రాంతాలకు సందర్శించారు.

వ్యవసాయ రంగంలో డబ్ల్యుటిఒ ప్రవేశంపై నిరసనలు

వ్యవసాయ రంగంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను నిరసిస్తూ సోమవారం పలుచోట్ల రైతుల, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నందిగామలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రతిపాదనలో ఆహార భద్రత చట్టాన్ని దెబ్బతీసేలా ఉందన్నారు.

ప్రజాశక్తి - విజయవాడ : ప్రపంచ వాణిజ్య సంస్థతో దేశానికి నష్టం చేసే ఒప్పందాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేయవద్దని రైతు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ ఒప్పందాలు ప్రజానీకానికి రైతులకు కార్మికులకు నష్టం చేస్తాయని హెచ్చరించారు. స్థానిక గవర్నర్ పేట పాత బస్టాండ్ నుండి లెనిన్ సెంటర్ వరకు సోమవారం ఉదయం రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలోబైక్ ర్యాలీ జరిగింది. తొలుత ఈ ర్యాలీని మాజీ మంత్రి వడ్డేశోభనాద్రీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. .అనంతరం లెనిన్ సెంటర్లో జరిగిన సభలో రైతు కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ గతంలో గాట్ ఒప్పందం దుష్ప్రభావాలను దేశ ప్రజలు చవి చూశారని తెలిపారు. బహుళ జాతి సంస్థలకు స్వదేశీ కార్పొరేట్లకు మేలు చేసే అంశాలు ఈ ఒప్పందాలలో ఉన్నాయని చెప్పారు. దేశీయ ఉత్పత్తులు దెబ్బ తినడం, స్వదేశీ పరిశ్రమలు మూతపడడం ఈ ఒప్పందాల వల్ల జరిగే ప్రమాదమని హెచ్చరించారు. ప్రపంచంలో అనేక దేశాలు ఇటువంటి ఒప్పందాలకు గురై నష్టపోయిన అనుభవాన్ని గుర్తు చేశారు. ఆయా దేశాలలో ఈ విధానాలు ఎడల నిరసన వ్యక్తం అవుతున్నదన్నారు. ఇప్పటికే దేశంలో బిజెపి ప్రభుత్వం రైతాంగానికి కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే పలు విధానాలు అమలు చేసిందని చెప్పారు. ఈ ఒప్పందాలు చేసుకుంటే దేశం మరింత అధోగతి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు వై కేశవరావు, దడాల సుబ్బారావు, హరినాథ్, కార్మిక సంఘాల నేతలు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఏ.వెంకటేశ్వరరావు, ఎం సాంబశివరావు, ఆంజనేయులు, కె దుర్గారావు, ఇవీ నారాయణ, కె రామయిఔష్ణ, కె సుధీర్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** ఈ సందర్భంగా మైలవరంలో నిర్వహించిన నిరసనలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి బాలకృష్ణ, కార్మిక సంఘం నాయకులు కె.బసవయ్య, న్యాయవాది ఆర్.రమేష్‌బాబు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు మారేశ్వరరావు, చెన్నారావు, తాటి శేషయ్య, పూర్ణ తదితరులు పాల్గొన్నారు. **విసన్నపేట :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విసన్నపేట గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడ్డల రాంబాబు, సిపిఎం రైతు సంఘం నాయకులు మేకల జ్ఞానరత్నం, చిట్టిబాబు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ బాషా, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు, కాంగ్రెస్ నాయకులు పగుట్ల శాంతభూషణం పాల్గొన్నారు. **నందిగామ :** బిజెపి ప్రభుత్వం డబ్ల్యుటిఒతో ఒప్పందం, మద్దతు ధర, ప్రభుత్వ హామీల అమలు కోసం పోరాడుతున్న రైతాంగంపై ప్రయోగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా నందిగామలో పురవీధుల్లో సోమవారం కేంద్ర కార్మిక సంఘాలు – సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, మల్నీడి నాగభూషణం, వీరయ్య,ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కె.గోపి నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్‌డి.కాసిం, రైతు సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, చెరుకు మల్లి, పిచ్చియ్య, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో భాగంగా, అసువులు బాసిన ప్రతి రైతన్న కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. సోమవారం పలుచోట్ల ఈ మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

గంపలగూడెం : దేశవ్యాప్తంగా 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు పింఛన్ మంజూరు చేయాలని స్థానిక రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రస్తుతం ఢిల్లీలో కొనసాగుతున్న రైతు ఉద్యమాలకు మద్దతుగా, గంపలగూడెం–తోటమూలలో సోమవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు తూము కృష్ణయ్య, అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, తదితరులు డిమాండ్ చేశారు. స్థానిక విగ్రహాల సెంటర్లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పలు డిమాండ్లను ఉంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు మోదుగు లక్ష్మణరావు, తిరువూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు వున్నం సాంబశివరావు, సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు దివ్వెల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త తమ్మారపు ఆదినారాయణ, గౌర్రాజు రామకృష్ణ నాళ్ల చినసత్యం బాబు, తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి :** ఎస్‌కెఎం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు వత్సవాయిలో గాంధీ పార్క్ సెంటర్లో ఢిల్లీలో రైతులపై జరిగిన కాల్పులను ఖండిస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్.హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి విలాస్కరమైన మూడు నూతన చట్టాలను తీసుకువచ్చి రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మినేని రాంబాబు, కౌలు రైతు సంఘం అధ్యక్షులు కె.కోటయ్య కార్యదర్శి టి.రమేష్ రైతు సంఘం నాయకులు పెద్ది రామారావు ఉప్పుగండ్ల రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, సిఐటియు నాయకులు కొండయ్య, ప్రసాదు, వెంకటరత్నం, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులను, కాల్పులను ఖండిస్తూ సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ, రైతుసంఘాల ఆధ్వర్యంలో తిరువూరు బోసుబొమ్మ సెంటర్లో సోమవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరరెడ్డి, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గల్లపల్లి వెంకట రత్నం, ఎస్వీ.భ ద్రం, ఆకుల రవి, రైతుసంఘం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు ఉదయ్, శుభాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ బాబు, పిడపర్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో కార్మికుల నిరసన

విస్సన్నపేటలో...

నందిగామలో...

గంపలగూడెంలో...

వత్సవాయిలో...

తిరువూరులో...

వలస పక్షులను నమ్మొద్దు : నల్లగట్ల

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్నికల రాగానే తిరువూరు నియోజకవర్గానికి వచ్చే వ లసపక్షలను ప్రజలు నమ్మవద్దని వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ విజ్ఞప్తి చేశారు. స్థానిక బైపాస్ రోడ్‌లోని సూర్య రెస్టారెంట్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి సోషల్ మీడియా సభ్యులు సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పోటీ చేయటానికి బయట ప్రాంతాల నుండి వస్తున్నారని, ప్రశాంతంగా ఉన్న తిరువూరులో ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరించే ప్రయత్నం చేస్తుంటారని, అటువంటి వారిని తిప్పుకొట్టాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుతో ఇటువంటి వ్యక్తులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ రేగళ్ళ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా : కొలికపూడి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నియోజకవర్గ ప్రజలకు ఎవరికి ఏకష్టం వచ్చి నా వెంటనే స్పందించి, అందరికీ అందు బాటులో ఉండేలా తిరువూరులో స్థిర నివాసం ఏర్పాటు చేసుకు న్నట్లు తెలుగుదేశం పార్టీ తిరువూరు నియోజకవర్గ అ భ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక దారా పూర్ణయ్య వెంచర్ లో ఆయన నూతన గృహప్రవేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వేత్త, రాజధాని ఉద్యమకారుడిగా తిరువూరు నియోజకవర్గంపై అవగాహన ఉందన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో మమేకమై నియోజవర్గంలో విస్తృతంగా పర్యటించి, ప్రధాన సమస్యలపై చర్చిస్తున్నానన్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దుకుని, నియోజవర్గంలోని నాలుగు మండలాల నాయకు లను కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని కొలి కపూడి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మాజీ చైర్ పర్సన్ ఎం.కష్ణ కుమారి, మాజీ జడ్పీటీసీ కిలారు విజయబిందు, పార్టీ నాయకులు సంకురాత్రి జనార్ధనరావు, అలవాల రమేష్ రెడ్డి, రాజవరపు శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.

జూలైలో టిడ్కో గృహాలు పంపిణీ : జోగి

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరులో టిడ్కో ఇళ్లు నాలుగు నెలల్లో పూర్తిచేసి జూలై మాసంలో లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఉయ్యూరు జెమినీ స్కూల్ వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఏపీ టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీధర్ లతో కలిసి మంత్రి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా టిడ్కో గృహాల వద్ద లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి మంత్రి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సూర్యకుమారి, పంద్రాజు లక్ష్మి తదితరులు తమ సమస్యలు తెలియజేస్తూ నాలుగేళ్ల క్రితం టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు కట్టామని, ఇల్లు ఇవ్వకుండానే బ్యాంకు లోను కిస్తీలు కట్టాలని బ్యాంకులు ఒత్తిడి చేస్తున్నాయని, కొంతమంది బ్యాంకు ఎకౌంట్లో నుండి ఆటోమేటిక్ గా కిస్తీలు కట్ చేస్తున్నారని లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది టిడ్కో గృహాలు జగనన్న కట్టించి ఇచ్చారని, ఉయ్యూరు లోనే ఇంకా పూర్తి కాలేదని, వీటిని పూర్తిచేసి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించే బాధ్యత తీసుకుంటానన్నారు. లబ్ధిదారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారులు కట్టిన మొత్తంలో జగనన్న 50 శాతం తగ్గించారని, పది రోజుల్లో వాపసు చేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోవడంతో సమస్యలు ఏర్పడ్డాయన్నారు. లబ్ధిదారులు తీసుకున్న రుణాలపై మారటోరియం గడువు జూలై వరకు పెంచడంతోపాటు, ఆటోమేటిక్ గా కట్ అవుతున్న బ్యాంకు కిస్తీలు ఆపాలని బ్యాంకులతో మాట్లాడతామన్నారు. సిడిసి ఛైర్మన్ రాజులపాటి రామచంద్రరావు లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని, కరోనాతో మరణించిన లబ్ధిదారుల వారి వారసులకు పేరు మార్పు చేయించాలని కోరారు. తొలుత మంత్రి గండిగుంటలో నిర్మించిన టిడ్కో గహాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్ రాఘవరావు, జిల్లా టిడ్కో ప్రాజెక్టు అధికారి బి.చిన్నోడు, మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల లేఅవుట్‌ను పరిశీలిస్తున్న జోగి

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కాలుష్యం నుంచి కాపాడాలని వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ నుండి వెలువడుతున్న కాలుష్యాన్ని అరికట్టాలని గత కొద్ది రోజులుగా జరుగుతున్న పోరాటంలో భాగంగా సోమవారం స్పందన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ అధికారితో కలిసి స్పందన అర్జీలని సమర్పించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం లో ఉండే అనేక గ్రామాల ప్రజల ఇబ్బందులని మండల తహశీల్దార్ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. ప్రభుత్వం కి తమ సమస్యని స్పందన కార్యక్రమ రూపంలో తెలియజేయాలని విన్నవించారు. మండల రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందించి అర్జీలని స్వీకరించి ప్రతీ అర్జీకి అక్నాలెడ్జ్‌మెంట్ కాపీలు అందించారు. అనంతరం ఈ పోరాటంలో ప్రజలంతా కలిసి పాల్గొనాలని పోరాట సమితి సభ్యులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుమల్లి సురేష్, రాజేంద్ర, నాగిరెడ్డి ,భద్ర, ఉపేంద్ర, దుర్గాప్రసాద్ సుబ్రమణ్యం, కరీముల్లా, శిరీష్, నరసింహారావు, దామెర్ల ప్రసాద్, బాబా, అనిల్ డ్యాని తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-గుడివాడ: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లోనూ ముందుడాలని మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరరావు, శ్రీరాం తాతయ్య, గుడివాడ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక రాజేంద్రనగర్‌లోని జీవీపూర్ల చంద్రరావు కమ్యూనిటీ హాల్లో ఆర్యవైశ్య సంఘీయుల ఆత్మీయ సమ్మేళనం టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతులు కాని వారు చట్టసభల్లోకి వెళ్తే ఎలా ఉంటుందో ప్రత్యక్ష ఉదాహరణ గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఇకనైనా గుడివాడ ప్రజలు విద్యావంతుడైన వెనిగండ్ల రాముని ఎన్నుకొని అభివృద్ధిని సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొన శ్రీనివాసరావు, ఏలూరి లక్ష్మయ్య, మోటమర్రి బాబాప్రసాద్, యలవర్తి శ్రీనివాసరావు, డాక్టర్ గోర్ల సత్యనారాయణ, జవ్వాజి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పేరుతో మోసం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎన్నికల ముందు పేర్ని నాని తన కొడుకును గెలిపించుకోవడానికి అనువైన అడ్డదారులన్నీ తొక్కుతున్నాడని, అందులో భాగంగానే పేద ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నాడని, పట్టాల పేరుతో దొంగ పట్టాలు ఇచ్చి వారిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని పలువురు టిడిపి నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై వైసిపి నాయకులు చేసిన ఆరోపణలు టిడిపి నాయకులు ఖండించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన పట్టాలు నిజమని ఒక్క ప్రభుత్వాధికారితోనైనా చెప్పించే దమ్ముందా చెప్పాలన్నారు. వైసీపీ కార్యాలయంలో ఒరిజినల్ పట్టాలు చూపించి ప్రజలకు దొంగ పట్టాలు పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాజా, ఆర్ఓ డివిజన్ ఇంచార్జ్ దిలీప్, మాజీ హాస్పిటల్ డైరెక్టర్ అబ్దుల్ అజీమ్ పాల్గొన్నారు.

గుడివాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.26.78 కోట్లు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం రైల్వే అధికారులు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రైల్వే అధికారులు విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంటల్ హౌస్ కీపింగ్ మేనేజర్ యం.కిషోర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 554 స్టేషన్ల పునరాభివృద్ధి, ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ, జాతికి అంకితం ప్రధాని చేయడం జరిగాయన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 22 అండర్ పాస్‌లు, పది స్టేషన్లు అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చెందుతాయన్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ పునరాభివద్ధికి రూ.26.78 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ మాస్టర్ డి.రమేష్‌బాబు, సిసిఐ భగవాన్‌నాయక్, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ఎయిడ్స్ నివారణపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం: జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగ వారి సమర్పణలో సోమవారం గన్నవరం మండలం గొల్లనపల్లి లో ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మరియు నిర్మూలనకై తీసుకోవలసిన జాగ్రత్తలపై కళాకారులు విస్తృత ప్రచారం నిర్వహించారు. హెచ్ఐవి ఎలా వస్తుందో, ఎలా రాదు, రక్త దానం చేయవలసిన అవసరం దాని వల్ల కలిగే లాభాలు, టీబీ, క్షయ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ పొందిన కళాకారులు వీధి నాటిక ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా నాటికల ద్వారా హాస్యపు సన్నివేశాలతో తమ ప్రదర్శన చేసారు. ఎం శేఖర్ బాబు బంద సభ్యులు వై వీరయ్య వై రవితేజ, ఎం చిరంజీవి ఎం ప్రసాద్, కుమార్ పాల్గొన్నారు.

నేటితో ఈకేవైసీ గడువు పూర్తి

ప్రజాశక్తి-పెడన

మండల పరిధిలోని రైతులందరూ ఈ క్రాప్, ఈకేవైసీలో తమ వివరాలు నమోదు చేసుకునేందుకు మంగళవారంతో గడువు ముగియనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జివి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ క్రాప్‌లో 73 శాతం, ఈ కేవైసీలో 70 శాతం తమ వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. వీలైనంత త్వరగా రైతులందరూ నమోదు చేసుకునేందుకు అందరూ కృషి చేయాలి అన్నారు. దీనివలన రైతులకు ప్రభుత్వం ద్వారా అందే రాయితీలు వర్తిస్తాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేటి నుండి 'టెట్' : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఏపిటెట్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా తెలిపారు. ఈ నెల 27 నుండి మార్చి 6వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నందమూరు, ధైత మధుసూదన శాస్త్రి శ్రీ వెంకటేశ్వర హిందూ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, బీచ్ రోడ్, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, గుడ్లవల్లేరు కేంద్రాలకు అభ్యర్థులు ఒక గంట ముందుగా హాజరుకావాలన్నారు. అభ్యర్థుల సందేహాలకు 9700882034 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

బుద్దప్రసాద్‌కు మత్స్యకారుల మద్దతు : లకనం

ప్రజాశక్తి-మోపిదేవి: సమస్యల పట్ల అవగాహన ఉన్న మండలి బుద్దప్రసాద్‌ను టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలపాలని మత్స్యకారుల సంఘం నేత లకనం నాగాంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మోపిదేవిలో నిర్వహించిన టిడిపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పొత్తులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం సీటును మొదటి జాబితాలో ప్రకటించపోవడంతో ఈ ప్రాంత ప్రజల్లో ముఖ్యంగా మత్స్యకారులలో ఆందోళన నెలకొందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో 40 వేల వరకు మత్స్యకారుల ఓట్లు ఉన్నాయని, మత్స్యశాఖ మాజీ మంత్రిగా బుద్దప్రసాద్‌కు సమస్యల పట్ల అవగాహన ఉందని, ఆయన్ను ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు.

ఆర్ఓబిని నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: ప్రజాప్రయోజనాల దృష్ట్యా, మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధి కోసం వీరవల్లి వద్ద ఎల్‌సి నెం 331 వద్ద ఆర్ఓబీ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కోరుతూ రైల్వే ఏడీఈ సంతోష్ కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. విజయవాడ-విశాఖపట్నం సెక్షన్లో రాష్ట్రానికే తలమానికమైన మల్లవల్లి పారిశ్రామికవాడను, ఎన్ఎస్ఎల్ మోహన్ స్పింటెక్స్ లాంటి భారీ పరిశ్రమలకు అనుసంధానించే రహదారిపై వీరవల్లి వద్ద గల రైల్వే గేటు స్థానంలో ఆర్ఓబీ నిర్మించాలన్నారు. రద్దీ సమయాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించడం వల్ల ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరుపాడు మాజీ సర్పంచ్ గరికపాటి రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గరికపాటి శ్రీనివాసరావు, కొండపల్లి వెంకటేశ్వరరావు, సామాజికవేత్త గరికపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : అనారోగ్యం బారిన పడిన చిన్నారులకు పౌష్టికాహారం అందించడం గొప్ప విషయమని 1, 2టౌన్ సిఐలు కె.ఇంద్రశ్రీనివాస్, ఎం.నాగదుర్గారావు, ఏరియా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ కృష్ణధోర్, ఎస్.ఐ గౌతమ్‌కుమార్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయిలు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైఆర్‌జి కేర్ ప్రాజెక్టు, స్థానిక గుడ్‌మెన్‌పేటలోని లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ వేశపోగు జాక్ టీమ్, జాక్ బ్రెంట్ రాయ్, రేవ పాస్టర్ వేశపోగు విజయబాబు ఆధ్వర్యంలో 25 మంది చిన్నారులకు పౌష్టిక ఆహారాలను సిఐల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రేవ పాస్టర్ వేశపోగు విజయబాబు మాట్లాడుతూ దేవుని కృపవల్ల తమ చర్చి ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చిన్నతనంలోనే ప్రాణాంతకరమైన వ్యాధిగ్రస్తులకు 16 రకాల బలవర్ధక ఆహార వస్తువులు పంపిణీ చేయడం జరిగుతుందన్నారు. తమ సంస్థ ద్వారా ఏజెన్సీలో ఉన్న ట్రైబల్ ప్రజలకు దస్తులు, ఆహార వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ హన్న, గుడ్‌మన్‌పేట చర్చి పెద్దలు బలసాని కోటయ్యచ మామిళ్ల ఏసురత్నం, యోహన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్న ఎస్ఐలు

వైసిపి పాలనలో నగరాభివృద్ధి అస్తవ్యస్తం

ఐదో రోజు జన శంఖారావంలో సిహెచ్.బాబూరావు

పాదయాత్రలో బాబూరావుకు సమస్యలు చెప్పకుంటున్న మహిళ

ప్రజాశక్తి - విజయవాడ, అజిత్ సింగ్‌నగర్ : వైసిపి పాలన రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసిందని, నగర పరిస్థితి అధోగతిగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయవాడ సెంట్రల్ సిటీ 37వ డివిజన్ దేవీ నగర్ సెంటర్లో ఏర్పాటు చేసిన జన శంఖారావం సభలో సోమవారం ఆయన మాట్లాడారు. మోడీ బిజెపి పాలన వల్ల దేశం సర్వనాశనం అయిందని రాష్ట్రంలో వైసిపి పాలన అయోమయంగా ఉందని అన్నారు. ఉద్యోగాలు చేసుకునేందుకు ఏ అవకాశాలైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. వ్యాపార, భవన నిర్మాణ, ఆటో రంగం, మోటారు రంగాలు కుదేలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. డీమార్ట్, మెట్రో వచ్చిన తర్వాత చిన్న వ్యాపారాలు కూలబడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఒక్క రాజధాని కూడా లేదు గానీ మూడు లేక నాలుగు రాజధానులు అంటున్నారని, రాజధాని లేని రాష్ట్రాన్ని చేసింది మోడీ, వైసీపీ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ఆటో నగర్ ఇప్పటికే సగం మూతపడిందని దానిపై ఆధారపడి పని చేసుకునే వారికి పని లేక ఎన్నో బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలుగా గెలిచి మంత్రులుగా చేసి విజయవాడకు ఏం చేశారని ప్రశ్నించారు. రాజధానికి అమరావతి లేదని చెప్పినప్పుడు విశాఖపట్నం రాజధాని చెప్తున్నప్పుడు విజయవాడ సంగతి ఏమైనా అడిగిన వాళ్ళు ఉన్నారా అని మండిపడ్డారు. కార్పొరేషన్‌కు 200 కోట్లు కనకదుర్గ 200 కోట్లు కేటాయించారని అన్నారు. విజయవాడకు మెట్రో లైన్ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. విజయవాడకు ఒక్క ఫ్యాక్టరీ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. విజయవాడని అభివద్ధి పరుచుకోవాలంటే సిపిఎం ఆధ్వర్యంలో అసెంబ్లీకి ప్రజా ప్రతినిధులు వెళ్లాలని వారి కోసం అన్ని పార్టీలు కలిసి రావాలని వాటికి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకురాలు కె.శ్రీదేవి సిపిఎం నగర నాయకులు డివి.కృష్ణ 30 డివిజన్ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు సిపిఎం నగర కార్యదర్శి బి.రమణారావు, సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు వాంబే కాలనీ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎస్‌కె పేరు ప్రజా సంఘ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం వామపక్షాలు లౌకిక శక్తులను బలపరచండి

రాజరాజేశ్వరి పేటలో సిహెచ్.బాబురావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల పెంచిన నరేంద్ర మోడీ జగన్మోహన్ రెడ్డిలను ఓడించాలని నరేంద్ర మోడీకి తో జత కడుతున్న టిడిపి జనసేన ఓడించాలని పిలుపునిచ్చారు. సరియైన పార్టీని ఎన్నుకోవాలని దేశాన్ని ముంచిన రాష్ట్రాన్ని వంచించిన బిజెపి వైసిపిలను ఓడించి బుద్ధి చెప్పాలని ఎర్రజెండాకు అండగా ఉండాలని గోడ వేరు వంతెన వరదలు వచ్చినప్పుడు రైల్వే బ్రిడ్జి దగ్గర అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు ప్రజల కోసం పోరాడింది కమ్యూనిస్టులు మాత్రమే అని ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే అని ఎర్ర జెండాకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. అమూల్యమైన ఓటు ఎర్రజెండాలకు వేసి సిపిఎం అభ్యర్థిని అసెంబ్లీకి పంపించాలని ఎర్రజెండాలకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి.రమణ రావు, సిపిఎం రాష్ట్ర నాయకులు కె.శ్రీదేవి సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు చింతల శ్రీను రాజరాజేశ్వరావుపేట డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎం.వి రమణ డి.రమణరావు టి.శ్రీను మహిళా సంఘం నాయకులు నాగలక్ష్మి సాయి లక్ష్మి రాజులమ్మ సరసమ్మ ప్రజా సంఘ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ర్యాలీలో సిహెచ్.బాబూరావు, డి.వి.కృష్ణ, తదితరులు

కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ...

మహిళా వ్యాపారితో మాట్లాడుతూ...

హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ

కార్మికుల మద్దతు

విజేతలకు బహుమతులందజేస్తున్న శ్రీనివాసరావు, తదితరులు

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో సోమవారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పశుగణాభివృద్ధి ఉప సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ లేగ దూడల పెంపకంలో రైతుల తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. లింగ నిర్ధారణ, కృత్రిమ గర్భోత్పత్తి విధానంలో 90 శాతం ఆడదూడలు జన్మిస్తాయన్నారు. నాలుగేళ్లలో గ్రామాల్లో పాల ఉత్పత్తి రెట్టింపు అయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. దీంతో పశు పోషణ లాభదాయకంగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో లేగ దూడల ప్రదర్శనలో పాల్గొన్న విజేతలకు కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్ రాజకుమారి, వాసు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సహాయ సంచాలకులు కాటూరి వెంకటేశ్వరరావు ఉప సహాయ సంచాలకులు కె.రాధాకృష్ణమూర్తి, మరో ఉప సహాయ సంచాలకులు కృష్ణమూర్తి, ఇబ్రహీంపట్నం నందిగామ పశు వైద్యులు స్వాతి అయ్యప్ప శైలు మాధురి మోహన్ కిషోర్ పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం కూనపరాజు పర్వ గ్రామానికి చెందిన యువకుడు సులగం శివకుమార్‌కి సత్తుపల్లి రోడ్డులో తీవ్రగాయాల పాలయ్యాడు. విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి సోమవారం రెడ్డికుంట గ్రామానికి చెందిన దాత ఆకుల సూర్యకిరణ్ రూ.పదివేలు ఆర్థిక సాయం అందజేశారు.

టిడిపిలో చేరికలపై వ్యతిరేకత

ప్రజాశక్తి - కంచికచర్ల : గొట్టుముక్కలలో ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన పలువురు నాయకులు తమకు సమాచారం ఇవ్వకుండా టిడిపిలో చేరటాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు టిడిపి మండలం పార్టీ అధ్యక్షులు కోగంటే బాబు, ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు గోగినేని అమర్నాథ్ తెలిపారు. సోమవారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తంగిరాల సౌమ్యకు గానీ నాయకులకు గానీ కనీస సమాచారం ఇవ్వకుండా టిడిపిలో చేరడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

విధులపట్ల అలసత్వం వహిస్తే సహించం

ప్రజాశక్తి - కంచికచర్ల : సచివాలయాల సిబ్బంది ఎవరైనా విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని కంచికచర్ల ఎంపిడిఒ అత్తోట దీప్తి తెలిపారు. ఎంపిడిఒ దీప్తి సోమవారం మధ్యాహ్నం కీసర సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది గైర్హాజరవటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ సచివాలయాన్ని సందర్శించిన సమయంలో మహిళా సంరక్షణ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఎఎన్ఎం మీటింగ్ లోనూ, సర్వేయర్ డిప్యూటేషన్‌లోను, ఇతర సిబ్బంది తమ తమ విధుల్లో ఉండగా, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అంకమ్మ ఎటువంటి సెలవు పెట్టకుండా గైర్హాజరయ్యారు. దీంతో ఎడ్యుకేషనల్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీసు ఇస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని, అలసత్వం, గైర్హాజరు సహించేది లేదని ఈ సందర్భంగా ఎంపిడిఒ తెలిపారు. ఎఒ బాల శంకర్రావు ఎంపిడిఒ వెంట పాల్గొన్నారు.

'టిడిపి, జనసేనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం'

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : తెలుగుదేశం జనసేన ప్రభుత్వంతోనే ఈ రాష్ట్రానికి అభివద్ధి సాధ్యమని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం ఆర్ఎస్ గార్డెన్స్‌లో ఆదివారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో ఐటీ ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో 'టౌన్ హాల్ మీటింగ్' నిర్వహించారు. విశ్లేషకులు, విశ్రాంత ఉద్యోగులు, న్యాయవాదులు, అనేక ప్రజా సంఘాల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ నుంచి ఎందరో మహానుభావులు పిల్లమరి వెంకటేశ్వరరావు, అడుసుమల్లి సూర్యనారాయణరావు, అయ్యదేవర కాళేశ్వరరావు జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు శ్రీ సుఖశామలాంబ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం కట్టించారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని న్నారు. యువతకి ఉపాధి లేదన్నారు. పరిశ్రమలు లేవన్నారు. ఉద్యోగాలు లేక యువత మొత్తం గంజాయి మత్తులో జోగుతోందన్నారు. ఐటీ ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గుదే రమేష్, సతీష్, ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు, విశ్రాంత ఉద్యోగులు, రైతులు తెలుగుదేశం జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

వసంతను కలిసిన మాజీ మంత్రి అయ్యన్న

ప్రజాశక్తి - నందిగామ : ఐతవరం గ్రామంలో ఆదివారం రాత్రి మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావుతో మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు భేటి అయ్యారు. ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు.

లోడు లారీ తగిలి విగ్రహాలు ధ్వంసం

ప్రజాశక్తి - విస్సన్నపేట : గాంధీ బొమ్మ సెంటర్‌లో మహాత్మా గాంధీ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలకు పుల్లల లోడు లారీ వెళ్తుండగా పుల్లలు తగలడంతో విగ్రహాలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్డల రాంబాబు ఈ సంఘటనపై సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ యజమాని డ్రైవర్ విగ్రహ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి నూతన విగ్రహాల ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోళ్ళ వెంకట గురునాధరావు మాజీ ఎంపీటీసీ పెండెం నాగేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు పాతూరి కేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలకు తగిలిన పుల్లల లోడు లారీ...

రాజగోపుర శిఖర ప్రతిష్ట

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గం పెద్దాపురం గ్రామంలో శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం నూతన రాజగోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవాలలో నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, మహదాశీర్వచనం పూర్తిచేసి అన్నప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గంలో హిందూ దేవాలయాల అభివద్ధికి నూతన ఆలయాల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.

సిలువగిరి తిరునాళ్ల ఏర్పాట్లు

ప్రజాశక్తి - నందిగామ : పల్లగిరి – సిలువగిరి తిరునాళ్ల ఏర్పాట్లును నందిగామ ఎసిపి రవికిరణ్, నందిగామ సిఐ హనీష్ సోమవారం పరిశీలించారు. తిరునాళ్ళ సందర్భంగా పటిష్టంగా బందోబస్తు నిర్వహించాలని సిబ్బందికి పలు సూచించారు. ట్రాఫిక్ అంత రాయం, అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది, తిరు ణాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పరిసర ప్రాంతాలలో షాబాన్ నెల 15వ రోజు షబ్‌యే బారాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ జాగారం నిర్వహించారు. నందిగామ జామియా (పెద్ద) మసీదులో మత గురువు షాదిక్ నమాజ్ చదివించి ప్రత్యేక ఉపన్యాసం, జాగారం విశిష్టతను తెలియజేశారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
5
మంగళవారం 27 ఫిబ్రవరి 2024

మోడీ గద్దె దిగే వరకూ పోరాటం

- ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు
- వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తుల ప్రవేశాన్ని నిరసిస్తూ పలుచోట్ల ట్రాక్టర్, బైక్ ర్యాలీలు

గన్నవరంలో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

ప్రజాశక్తి-గన్నవరం : దేశంలో రైతులు, కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటం తప్పదని, అందుకు రైతాంగం పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు పిలుపునిచ్చారు. ఢిల్లీ రైతాంగ పోరాటానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై, క్విట్ ప్రపంచ వాణిజ్య ఒప్పందం నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గన్నవరంలో ట్రాక్టర్ల, బైకుల ర్యాలీ నిర్వహించారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా బస్టాండ్ వరకు వెళ్లి, తిరిగి పురవీధుల్లో గుండా గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా సూరగాని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో హరిబాబు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చనందు వల్లే అన్నదాతలు రెండవ దఫా పోరాటాన్ని ప్రారంభించారని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, భారత రైతులకు వ్యతిరేకంగా ఉన్న డబ్ల్యూటీవో (ప్రపంచ వాణిజ్య ఒపందం)ను బహిష్కరించాలని, హర్యానా, ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపి యువ రైతు ప్రాణాలు బలి కొనడం పట్ల ఆగ్రహించారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం రైతన్నల "ప్రాణాలను తీస్తున్న మోడీ ప్రభుత్వం బలి తీసుకుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ కార్పొరేట్ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారని తెలిపారు. సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వై. నరసింహారావు, కౌలు రైతు సంఘం నాయకులు టి.వి లక్ష్మణస్వామి, గన్నవరం మండల కార్యదర్శి కల్లం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, బడుగు మరియదాసు, బుద్ధవరం మాజీ సర్పంచ్ గండికోట దశరథ రామయ్య ,సిపిఐ నాయకులు వాసుదేవరావు పెద్దు, కాట్రగడ్డ జోషి, మోహన్ రావు, విజయరావు , వెన్నుతల సర్పంచ్ తెల్లాకుల మోహనరావు తదితరులు పాల్గొన్నారు. తెంపల్లి, ముస్తాబాద, బుతిమిల్లిపాడు, సూరంపల్లి గ్రామాలకు చెందిన రైతులు ట్రాక్టర్లతో హాజరయ్యారు.

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని రైతాంగానికి నష్టదాయకమైన నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు కృష్ణాజిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. పంజాబ్ హర్యానా బోర్డర్లో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా సిఐటియు మరియు ఏఐటియుసి, ఐఎన్టియుసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతాంగ పోరాటానికి తలవంచి హామీ ఇచ్చి సంవత్సరాలు అవుతున్న ఆ హామీలను అమలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. ఏఐటీయుసీ నాయకులు ఎం రామారావు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నష్టదాయకమైన చట్టాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, ఎల్ఐసి యూనియన్ నాయకులు టి.చంద్రపాల్, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, ఎండి యూనస్ సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జై రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈడే రామారావు, కెవిపిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎంఏ బెనర్జీ,,డి సత్యనారాయణ, ఏఐటిసి నాయకులు ఓఎల్ రావు, వై ఈశ్వరరావు, ఐ ఎన్ టి సి నాయకులు కే చంద్రశేఖర్ తది తరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వ మారణకాండ ఆపాలని జిల్లా కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. సోమవారం సాయంత్రం చల్లపల్లిలో ఢిల్లీలో రైతులపై జరిగిన కాల్పులకు నిరసనగా అఖిల భారత సంయుక్త యువ మోర్చా పిలుపుమేరకు అఖిలపక్ష రైతు కౌలు రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చల్లపల్లిలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం నుండి బయలుదేరిన ట్రాక్టర్ ర్యాలీ నాగాయలంక రోడ్డు బస్టాండ్,పొట్టి శ్రీరాములు వీధి, బందర్ రోడ్డు మీదగా లక్ష్మీపురం చేరుకుంది. అక్కడనుండి చల్లపల్లి ప్రధాన కూడలి వరకు సాగింది. కూడలిలో ఏర్పాటు చేసిన సభలో పంచకర్ల రంగారావు మాట్లాడుతూ మోడీ ఇచ్చిన హామి అమలు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోడీ కాల్పులు జరిపించారని మండిపడ్డారు. ఆ కాల్పుల్లో యువ రైతు మరణం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్య ప్రభుత్వ హత్యగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, ఉపాధ్యక్షులు గుత్తికొండ రాము, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీర్ రిజ్వాన్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, జిల్లా కౌలు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బండి ఆదిశేషు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేడంకి వెంకటేశ్వరరావు, రమేష్, మేడేపల్లి వెంకటేశ్వరరావు, బెజవాడ నాగేశ్వరరావు, గోళ్ళ సాంబశివ రావు పాల్గొన్నారు

ప్రజాశక్తి - గుడివాడ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయ కుండా కాలయాపన చేస్తున్నాడని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి అన్నారు. ఢిల్లీ చుట్టుపక్కల 13 రోజుల నుంచి రైతులు నిరసన తెలియజేస్తున్న క్రమంలో ఆ నిరసనకు మద్దతుగా సోమవారం గుడివాడలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సొంటి ఉమామహేశ్వరరావు, కష్ణారావు, తెలుగు రైతు సంఘం నాయకులు చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సమరం, ఏఐటియుసి నాయకులు ప్రకాష్, మహిళా సంఘం నాయకురాలు పి. రజిని, ఆనందరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లిలో రైతు సంఘం, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహిం చారు. బంటుమిల్లి బస్టాండు దగ్గర నుండి మచిలీపట్నం రోడ్డు పెట్రోల్ బంకు వరకు లక్ష్మీపురం సెంటర్ మీదుగా దుర్గా మహల్ మీదగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ నీ ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ఇచ్చిన హామీలను నిలబెట్టకుండా రైతులపై దుర్మార్గంగా దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి లంక దాసుల అజయ్ గౌస్, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లాటి శ్రీనివాస్‌రావు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు చిటికెనేని సీతారామయ్య, ముప్పరిశెట్టి వెంకటేశ్వరరావు, వీరంకి కుమారస్వామి, గౌరిశెట్టి వెంకన్న సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు కే రవి, బిల్డింగ్ నాయకులు బాజీ, ఆర్క్ వెల్డింగ్ యూనియన్ నాయకులు నాగేంద్ర కుమారు, దుర్గా ప్రసాద్, పంచాయితీ వర్కర్స్ నాయకులు నాగరాజు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి వి. రాంబాబు శ్యామలరావు పాల్గొన్నారు.

మొవ్వ : మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున గ్రామీణ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు మాట్లాడుతూ దేశంలో రైతులకు ఇచ్చిన హామీలు మోదీ అమలు చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, కార్మిక చట్టాల అమలు చేయాలని కోరారు. రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు, సిఐటియు మండల నాయకులు కాకి రాజశేఖర్, ఏనుగు శ్రీనివాసరావు, సిహెచ్ సుబ్రమణ్యం, వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు చందోలు నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు సుబ్రమణ్యం, వడ్డే వెంకటేశ్వరావు, వెంకటాద్రి వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కొడాలి కరుణాకర్ రావు, జొన్నలగడ్డ భాస్కరరావు, కొనకళ్ల రాంబాబు, బత్తిన రామ చంద్రరావు, ఎల్ఐసి నాయకులు మురహరి రెడ్డి, ,స్థానిక రైతులు పాల్గొన్నారు

బొల్లా

బంటుమిల్లిలో...

గుడివాడలో...

చల్లపల్లిలో...

మచిలీపట్నంలో..

మొవ్వ మండలంలో...

శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత

- పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రజాశక్తి-మోపిదేవి : శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రమైన మోపిదేవిలో అన్ని హంగులతో నిర్మించిన అధునాతన పోలీస్ స్టేషన్ భవనం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ అందరూ శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా పోలీస్ వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, కృష్ణ జిల్లా ఎస్పీ నయీమ్ హస్మి, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక, పెడన వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఉప్పల రాము, అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి తనయుడు సింహాద్రి వికాస బాబు, అవనిగడ్డ మండల జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీ నారాయణ, మోపిదేవి గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి ,మోపిదేవి మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ, ఐజి, ఎస్‌పి, తదితరులు

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత : ఎంపిపి

ప్రజాశక్తి-గన్నవరం : మహిళల ఆర్థికాభివద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపీపీ అనగాని రవి పేర్కొన్నారు. స్థానిక శ్రీఅంజనేయస్వామి ఆలయం సమీపంలోని సపోటా తోట సోమవారం మండల స్థాయిలో వైఎస్సార్ అసరా సంబరాలను నిర్వహించారు. మండలంలోని 1,604 డ్వాక్రా గ్రూపులకు వైస్సార్ అసరా నాల్గోవ విడత కింద మంజూరైన రూ. 14.99 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ...గత టీడీపీ ప్రభుత్వం డ్వాక్రా రుణామాఫీ పేరుతో మహిళలను దారుణంగా మోసగించిందన్నారు. సీఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డి మాత్రం 2019 ఎన్నికల ముందు వరకు ఉన్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతలుగా తిరిగి చెల్లించి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని చెప్పారు. ఈ పథకం ద్వారా మండలంలోని 15,974 మంది మహిళలకు రూ.60.01 కోట్లు లబ్ది చేకూర్చినట్లు చెప్పారు. వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదరి తోట వెంకయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ, గౌసాని, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు దేవరపల్లి సుశీల పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న నేతలు

స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావుతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి స్పందన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం కోరుతూ అధికారుల వద్దకు వచ్చిన అర్జీల విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఎంహెచ్వో డాక్టర్ జి గీతాబాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న జేసి గీతాంజలిశర్మ

ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయి అవగాహన, నిబద్ధత ముఖ్యమని.. ప్రతి దశలోనూ అప్రమత్తత అవసరమని కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్‌వో)లకు సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఏఆర్‌వోలకు అయిదు రోజుల శిక్షణ కార్యక్రమంలో జాతీయస్థాయి మాస్టర్ ట్రైనర్లు వేద్‌ప్రకాష్, ఆర్‌బీ జ్ఞానవేలు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

33 మందికి నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల్లో పనిచేసేందుకు ఎంపిక చేసిన 33 మందికి కలెక్టర్ ఎస్.డిల్లీరావు సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమం, సాధికారత అధికారిణి జి.ఉమాదేవి, సీడీపీవోలు జి.మంగమ్మ, కె.నాగమణి పాల్గొన్నారు.

నేడు పిఎఫ్ లబ్ధిదారుల సమస్యలపై నిధి ఆప్కే నికత్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడలోని ఉద్యోగుల భవిష్య నిధి జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు భవిష్యనిధి పరిధిలోకి వచ్చే యజమానులు, ఉద్యోగులు, పింఛనుదారులు, ఇతర వాటాదారులు, లబ్ధిదారులతో నిధి ఆప్కే నికత్ (ప్రొవిడెంట్ ఫండ్ మీ ముంగిట కార్యక్రమం) నిర్వహించనున్నట్లు విజయవాడలోని భవిష్య నిధి ప్రాంతీయ జిల్లా కమిషనర్-2 శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భవిష్య నిధి పథకాలు, సేవలపై వాటాదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో రెండు సెషన్లుగా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. భవిష్యనిధి పరిధిలోకి వచ్చే వారంతా తప్పనిసరిగా హాజరై తమ సమస్యలను అధికారులు దష్టికి తీసుకు రావాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి ఈ కార్యక్రమం విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో జరుగుతుందని తెలిపారు. అలాగే కృష్ణాజిల్లాకు సంబంధించి మచిలీపట్నంలోని హిందూ కాలేజీలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

16కు జాతీయ లోక్ అదాలత్ వాయిదా

ఎపి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి బబిత

ప్రజాశక్తి - విజయవాడ : మహా శివరాత్రి, వరుస ప్రభుత్వ సెలవుల దష్ట్యా మార్చి 9వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను మార్చి 16వ తేదీకి వాయిదా వేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి, జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.బబిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రజలు, భాగస్వామ్య అధికారులు ఈ మార్పును గమనించాలని కోరారు. కక్షిదారులు తమ కేసులను సత్వరం పరిష్కరించుకొనేందుకు కాలయాపన లేని అంతిమ తీర్పులు పొందేందుకు జాతీయ లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని సూచించారు.

జిల్లాస్థాయిలో స్పందనకు 184 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఒ వి శ్రీనివాసరావు అన్నారు. జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమానికి 184 అర్జీలు వచ్చాయి. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు.. డ్వామా పీడీ జి.సునీత, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీ కుమారి తదితరులతో కలిసి అర్జీలు స్వీకరించారు.

విఎంసి స్పందనలో 23 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూములో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నగర కమిషనర్ స్వప్నిల్ 23 ఫిర్యాదులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కె సత్యవతి, అడిషనల్ కమీషనర్ (జనరల్) ఎ మహేష్, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తి, ఆర్‌ఎఫ్‌ఓ వెంకటేశ్వరరావు, పిఓయుసిడి రోహిణి, జాయింట్ డైరెక్టర్ (అమత్) లతా, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, వి ఏ యస్ రవి చ%శీ%ద్, యస్ ఈ(వర్క్స్) నరసింహ మూర్తి, యస్ ఈ(ప్రాజెక్ట్స్) రామ్ మోహన్ రావు పాల్గొన్నారు.

శ్రీ దరిశి సీనియరు సివిల్ జడ్జి వారి కోర్టులో

AS 47/2023

ఆరెం పిచ్చయ్య వగైరా ..అప్పిలెంట్లు

Vs

ఆరెం ఆంతోనమ్మ వగైరా ..రెస్పాండెంట్స్

To:
R8: మాలపోలు ఊర్ధమ్మ,
W/o. ఊర్ధరాజు,
R/o. రాణి గారి తోట,
విజయవాడ సిటీ, క్రిష్టాజిల్లా.

పై నెంబరు అప్పిలెంట్లు మీపై అప్పీలు దాఖలు చేసి ఉన్నారు కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.20-03-2024 ది ఉదయం గం॥10-30 ని॥లకు, పై కోర్టువారి ఎదుట హాజరై తెలపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణంకాబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 20-03-2024

స్థలం: దరిశి
తేది: 25-02-2024

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్, దరిశి,
సెల్: 9440109385.

గ్రామపంచాయతీ కార్యాలయం, కాటూరు

ఉయ్యూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం. 157 తేది : 08-2-2024

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, కాటూరు గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఒక సంవత్సర కాలం పాటు అనగా ది. 01-04-2024వ తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు ఈ క్రింది తెలిపిన ప్రజారోగ్య విధులు నిర్వహించుటకు గాను వ్యక్తిగత బహిరంగ టెండర్లు ది. 04-03-2024వ తేదీన సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 11-00 గం.ల నుండి స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం.3-00లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు రూ.1000-00లు చెల్లించవలయును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు సమయంలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	సంఖ్య	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహించు వ్యక్తుల కొరకు	09	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా పథకం పనులు నిర్వహించుట కొరకు	04		
3.	వీధి దీపముల రిపేర్ల పనుల కొరకు (ఎలక్ట్రీషియన్)	01		
4.	ట్రాక్టర్ డ్రైవర్	01		
5.	ట్యాంక్ వాచర్ కం ఫిట్టర్	01		
	మొత్తము	16		

గమనిక : టెండర్ వేయువారు కాటూరు గ్రామస్తులై ఉండవలెను. గతంలో పనిచేసిన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ సాధారణ నిధుల సౌలభ్యతను బట్టి వేతనములు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు గాని, తిరస్కరించుటకు గాని పంచాయతీ కార్యదర్శికి పూర్తి అధికారము కలదు.

సం/- కొడాలి ఆశాజ్యోతి
సర్పంచ్,
కాటూరు గ్రామపంచాయతీ

సం/- టి.లక్ష్మణరావు
పంచాయతీ కార్యదర్శి,
కాటూరు గ్రామపంచాయతీ

మొదటిపేజీ తరువాయి

బల ప్రదర్శనలు

అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మచ్చలేని వ్యక్తిత్వం బుద్ధప్రసాద్ సొంతమని, అవనిగడ్డ టికెట్ ఆయనకు ఇస్తే గెలుపు ఖాయమని అన్నారు. నియోజకవర్గ పరిస్థితిపై స్పష్టమైన అవగాహన ఉన్న బుద్ధప్రసాద్‌తోనే అభివద్ధి సాధ్యమన్నారు. అవసరమైతే ఆయనను జనసేన అభ్యర్థిగా పోటీలో దింపినా టిడిపి శ్రేణులకు ఎటువంటి ఇబ్బందిలేదని, తాము గెలిపిస్తామని ప్రకటించారు. నియోజకవర్గంలో ఇసుక, బుసక, మట్టి, జగనన్న కాలనీ భూముల కొనుగోలులో కమీషన్లు, రెవెన్యూ, పోలీస్ శాఖలపై పెత్తనంతో దోచుకున్న దోపిడీ సొమ్ముతో వైసిపి బరిలో నిలుస్తున్న నేపథ్యంలో బుద్ధప్రసాద్ అయితేనే గెలుపు సాధ్యమని తెలిపారు. అవినీతి మచ్చ లేని, ప్రకతి వనరులకు హాని చేయని తెలుగు భాషా ప్రేమికుడు, దివిసీమ పునర్నిర్మాత మండలి వెంకట కష్ణారావు వారసుడు బుద్ధప్రసాద్‌కే సీటు కేటాయించేలా అధినేతలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మండలి బుద్ధప్రసాద్ పరిస్థితి ఏమిటి ?

అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించి టిడిపిగానీ, జనసేనగానీ అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో మాజీ మంత్రి, మాజీ ఉప సభాపతి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అయిన మండలి బుద్ధప్రసాద్ పరిస్థితి గందరగోళంగా మారింది. బుద్ధప్రసాద్ కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఆయన తండ్రి మండలి కృష్ణారావు పలు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. కృష్ణారావు వారసుడుగా రాజకీయాల్లోకి వచ్చిన బుద్ధప్రసాద్ వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2009లో ఓటమిపాలయ్యారు. 2014లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆయన మొత్తంగా ఆరుసార్లు పోటీ చేయగా, మూడుసార్లు గెలుపొంది, మూడుసార్లు ఓటమిపాలయ్యారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బుద్ధప్రసాద్‌కు దివితాలూకాలో అనుచరగణం అధిక సంఖ్యలోనే ఉంది. ఈ సీటును జనసేనకు కేటాయించవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ గతంలో పెడన, అవనిగడ్డ అసెంబ్లీతోపాటు మచిలీపట్నం ఎంపి సీట్లను కోరినట్లు ప్రచారం జరిగింది.

మైలవరం వసంతకేనా?

మైలవరం నుంచి బరిలోకి దింపాలని ఆలోచనలు చేశారని, ఉమాపై స్థానిక టిడిపి నేతల్లో అంతగా సానుకూలత లేకపోవడంతో మార్పుపై టిడిపి అధిష్టానం దృష్టి సారించినట్లు తెలిసింది. ఉమా పట్ల సానుకూలత కంటే వ్యతిరేకతే ఎక్కువగా ఉందని, ఇలాంటి సమయంలో ఉమాకే సీటు ఖరారు చేస్తే వైసిపికి మేలు చేకూర్చడమే అవుతుందని భావించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో దేవినేనికి సీటు కేటాయించి ఓటమి చవిచూడటం కన్నా అభ్యర్థిని మారిస్తేనే మంచిదని పునరాలోచనలో పడినట్లు తెలిసింది. దీంతో అభ్యర్థిని మార్చాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మరోవైపు వసంత కృష్ణప్రసాద్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మైలవరం ఇన్చార్జి పదవి కేటాయించకుండా మొండిచేయిచూపారు. జడ్‌పిటిసి సభ్యుడు తిరుపతిరావును వైసిపి ఇన్చార్జిగా నియమించారు. దీంతో వసంత పార్టీ మారాలనే నిర్ణయానికి రావడంతో టిడిపి పెద్దలు ఆయన రాకకోసం వేచిచూస్తున్నారు. వసంతనే అభ్యర్థిగా ఖరారు చేసి బరిలోకి దింపితే అటు అతని అనుచర వర్గం, నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ఇటు టిడిపి నేతలు, శ్రేణులు కలిసి పనిచేస్తే గెలుపు సులువు అవుతుందనే నిర్ణయానికి టిడిపి వచ్చినట్లు తెలిసింది. ఆ మేరకు సీటు కేటాయింపుపైనా అంతర్గత ఒప్పందం కూడా టిడిపి పెద్దలతో కుదుర్చుకున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మరోవైపు దేవినేని, వసంత అభ్యర్థిత్వాలపై చంద్రబాబు ప్రత్యేకంగా ఐవిఆర్ఎస్ సర్వే చేయించారని, దీనిలో ఎక్కువ మంది వసంత వైపే మొగ్గు చూపారని టిడిపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

29న పామర్రులో సిఎం పర్యటన

మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని), పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్‌తో కలిసి సమీక్షించారు. పామర్రులోని ఆరేపల్లి కళ్యాణ మండపంలో జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. తొలుత వారు పామర్రులోని బందరు రోడ్డులో హెలిప్యాడ్ కోసం ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. బుల్డోజర్‌తో జరుగుతున్న మొక్కల తొలగింపు, భూమి చదును వంటి పనులను పరిశీలించారు. అక్కడ ప్రముఖుల కోసం లైన్-1, ముఖ్యమంత్రికి వికలాంగులు, వివిధ సమస్యలపై స్పందన అర్జీలు అందజేసేందుకు వీలుగా లైన్-2 ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆరేపల్లి కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మజ్జిగ, ఆహారం తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలు, సభాస్థలి వద్ద రోడ్ షో మార్గంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ షో జరిగే మార్గంలో భారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, కష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ బ్రహ్మాచారి, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు పిఎస్ఆర్.ప్రసాద్, జి.వి.సూర్యనారాయణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మనోభావాలను దెబ్బతీసేలా శ్మశానాల అభివృద్ధి తగదు

కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి కాశీనాథ్ విమర్శించారు. ఖబర్ స్థానలను, శ్మశానాలను అభివద్ధి చేయటంపై ఎవరికీ అభ్యంతరం ఉండదని, కానీ ఎన్నికల ముందు హడావిడిగా రాజకీయ లబ్ధికోసం, ఓట్ల కోసం మైనార్టీల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇటువంటి చర్యలకు పూనుకోవడం అభ్యంతరకరమని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న కొద్ది రోజుల్లో ఇవన్నీ గుర్తుకొచ్చాయా అని ప్రశ్నించారు. దీనికి వైసిపి నేతలే బాధ్యత వహించాలన్నారు. అధికార పార్టీకి, వారి ప్రజా ప్రతినిధులకు ఓట్ల మీద ఉన్న ధ్యాస అభివద్ధి పనులపై లేదన్నారు. గతంలోవలే కబరస్థాన్ల అభివద్ధిని ప్రజలతో చర్చించి, వారి మనోభావాలకు అనుగుణంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా మోసం చేసి, దేశంలో మత ఘర్షణలకు కారణం అవుతున్న బిజెపితో పొత్తు పెట్టుకుంటున్న టిడిపి నేతలకు మైనార్టీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఈపర్యటనలో సిపిఎం, సిపిఐ నేతలు బి.రమణ రావు, కె.దుర్గారావు, భాస్కర్ రావు, శ్రీనివాస్, రసూల్, నిజాముద్దీన్, బాషా, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

I.A. NO. 265/2020 IN A.S. NO. 45/2020

యరకారెడ్డి ముత్తారెడ్డి ...పిటీషనర్/అప్పిలెంటు

మరియు

యరకారెడ్డి సాంబిరెడ్డి (డైడ్) మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

టు

ఆర్-3) దాసరి నాగేశ్వరరావు, తండ్రి : అంజయ్య, ఇంటి నెం. 29-13-108, కోదండరామిరెడ్డి వీధి, గవర్నరుపేట, విజయవాడ- 520002

ఆర్-5) యరకారెడ్డి వనజ, తండ్రి : లేట్ సాంబిరెడ్డి, నున్న గ్రామం, మరియు పోస్టు, విజయవాడ రూరల్ మండలం.

పై నెంబరు I.A. NO. 265/2020 IN A.S. NO. 45/2020 నందు 3, 5 ప్రతివాదులైన మీరు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున మీకు నోటీసులు ప్రజాశక్తి పేపరు ప్రకటన ద్వారా పంపమని ది. 21-02-2024న ఆర్డరు వేసి ది. 6-3-2024కు వాయిదా వేసియున్నారు. కావున మీరు ది. 6-3-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది : 6-3-2024

విజయవాడ
ది. 23-2-2024

వై.వి.హనుమంతరావు,
న్యాయవాది,
33-26-17, కస్తూరిబాయిపేట,
విజయవాడ-520010
సెల్ : 9866226486

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KRISHNA AT GUDIVADA

E.P. No. 14/2023, in O.S. No. 70/2018

Between :
Thadisetti Venkata Bala Subramanyeswara Rao .... Plaintiff / DHR
And
Sugurthi Srinivasa Rao ... Defendant / JDR

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్‌కు నోటీసు అమలు నిమిత్తం ది. 28-03-2024వ తేదీన వాయిదా అయివున్నది. సదరు తేదీన జెడిఆర్ స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టువారి ఎదుట ఆ రోజు ఉదయం 10-30 గం.లకు హాజరయి మీకు ఎటువంటి ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది : 28-3-2024

ఇట్లు
వై.కళ్యాణి,
అడ్వకేట్, పామర్రు.
సెల్ : 99665 71387.

పాస్‌బుక్ పోయినది

భూక్యా యేసు S/o **వెంకటేష్,** విస్సన్నపేట మండలం, మారేమండ గ్రామం తండా. సర్వే నెం. 671/1సిలోని విస్తీర్ణం య. 0-49 సెంట్లు కలిగిన వ్యవసాయభూమి డాక్యుమెంట్ నెం. 531/1982, పాస్‌బుక్ నెం. 606247, ఖాతా నెం.1020, కలిగిన పట్టాదారు పాస్‌బుక్ 16-2-2024 తేదీన మారేమండ గ్రామం తండా నుండి విస్సన్నపేటకు ఆన్‌లైన్‌లో ఎక్కించుకోవడానికి యం.ఆర్.ఓ. కార్యాలయానికి వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వగలరు. **ఫోన్ నెం. : 9951332676**

రైతుల ఆరోగ్య భద్రతకు కృషి : చలసాని

యంజియోగ్రామ్ చేసినా రైతులతో చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : పాడిరైతు కుటుంబాల ఆర్థికాభివద్ధితో పాటు ఆరోగ్య భద్రతకు కృష్ణామిల్క్ యూనియన్ కృషి చేస్తుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు.బాపులపాడు మండలం వైకుంం లక్ష్మీపురం, రంగయ్యప్పారావు పేట, కాకులపాడు,తదితర గ్రామాలకు చెందిన 12మంది పాడిరైతులకు వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ సహకారంతో కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉచిత గుండె వైద్య పరీక్షలో అవసరమైన వారికీ సోమవారం యంజియోగ్రామ్ నిర్వహించారు. వారిని చైర్మన్ చలసాని ఆంజనేయులు పరమార్శించి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ వరుణ్ని సంప్రదించారు. కృష్ణా మిల్క్ యూనియన్ అభివద్ధిలో సహకరిస్తూ పాడిపరిశ్రమకు మూలస్థంభాలైన పాడిరైతు కుటుంబాలకు అండగా నిలచేలా, ఆరోగ్యంతో మరింత పురోభివద్ధి సాధించేలా కష్ణామిల్క్ యూనియన్ అన్ని విధాలుగా చేయూత అందిస్తుందని చలసాని తెలిపారు.

ఫ్యాడ్లు, హాల్ టికెట్ పౌచ్లలు అందిస్తున్న దృశ్యం

విద్యాసామాగ్రి అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.వి వరలక్ష్మి కోరారు. మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థి విద్యార్థులకు ఫ్యాడ్లు, హాల్ టికెట్ పౌచ్లను టి శ్రీనివాసరావు వరలక్ష్మి దంపతులు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు గోపాలరావు, జగన్మోహన్రావు, మండల యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

3న పల్స్పోలియోను విజయవంతం చేయలి : జెసి

మాట్లాడుతున్న జెసి గీతాంజలి శర్మ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : మార్చి 3 తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం టాస్క్ ఫోర్స్ సమావేశం సోమవారం స్పందన సమావేశ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు మామూలుగా వేసే పోలియో చుక్కలతో పాటు అదనంగా వేసి పల్స్ పోలియో వైరస్ ను వ్యాపించకుండా అడ్డుకోవవచ్చ న్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు ఏళ్ళు లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయిస్తేనే వ్యాధిని అరికట్టవచ్చన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఇతర శాఖలు అందరూ సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జి.గీతాబాయి మాట్లాడుతూ కష్ణాజిల్లాలో జీరో టు ఐదు సవంత్సరాల పిల్లలు 1,39180 మంది ఉన్నారన్నారు. మొదటి రోజు పల్స్ పోలియో బూతు దగ్గర పిల్లలకు వ్యాక్సిన్ వేసి రెండో రోజు, మూడో రోజు బందము గహ సందర్శన ద్వారా పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి వారి ఇంటి దగ్గరే పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో డిపిఓ డిఈఓ డిఆర్డిఏ డి పి ఆర్ ఓ ఏపీ ట్రాన్స్కో పిడి ఐసిడిఎస్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీవిద్యార్థులు

ప్రాంగణ ఎంపికల్లో 41మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలులిలిలి అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ మేళాలో భాగంగా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సోమవారం కళాశాల విద్యార్థులకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయవాడకు చెందిన రాజశ్రీ టౌన్షిప్ మేనేజర్ భాష సుధాకర్ రావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 112 మంది విద్యార్థులు హాజరు కాగా 41 మందిని బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ గా ఎంపిక కాబడినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు డిగ్రీ అర్హతతోనే సమీప ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తెచ్చిన జవహర్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ వర్ల అరుణకుమారిని ప్రిన్సిపాల్తో పాటు కళాశాల అధ్యాపకులు ప్రశంసించారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఉప్పాల రాము

మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం గార్ల గుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కాంద్ర ఏడుకొండలు, కుమారి దంపతుల కుమారుడు కాంద్ర కిరణ్ ఇటీవల హైదరాబాదులో యాక్సిడెంట్ జరిగి మృతిచెందగా వారి కుటుంబాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బంటిమిల్లి ఎంపీపీ వెలివిల చిన్న బాబు, మండల కన్వీనర్ సుజ్ఞానంమహేష్, తిరుమాని శ్రీనివాసరావు, బొమ్మిడి నాగార్జున, శివ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు : సిఐ

ప్రజాశక్తి-పెడన : పట్టణ ప్రజలకు తీవ్రంగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సీఐ కే. నాగేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన రహదారిలో ఎస్సై టి. సూర్య శ్రీనివాస్, ప్రత్యేక పోలీసు సిబ్బందితో కలిసి సీఐ నాగేంద్ర ప్రసాద్ ట్రాఫిక్ సమస్య నియంత్రణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన బస్టాండ్ సెంటర్ నుంచి బంటుమిల్లి రోడ్డు చౌరస్తా వరకు ప్రధాన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న దుకాణాల వద్దకు వెళ్లి వ్యాపారస్తులకు సీఐ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారిని ఆక్రమించుకుని వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న తోపుడు బండ్లు, ఇతర వ్యాపార సముదాయాలు రోడ్డు నుంచి ఐదు నుంచి పది అడుగులు వెనక్కు పెట్టుకుని వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని సిఐ సూచించారు. ప్రధాన రహదారిలో రద్దీ వేళల్లో అదనపు పోలీస్ సిబ్బంది ఏర్పాటుచేసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. చిరు వ్యాపారస్తులతో పాటు, ఆటోవాలలు, ఇతర వాహనదారులు ప్రధాన రహదారి పై నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై వీర్రాజు, పెడన ఎస్సై 2 సత్యనారాయణ, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న పేర్ని కిట్టు

వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : గ్రామాభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి మరోసారి అధికారం చేపట్టాలని మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణమూర్తి పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం ఎస్ఎన్ గొల్లపాలెం, సీతారాంపురం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు, జెప్పి గ్రాంట్ లతో పలు సిమెంట్ రోడ్ లు, రాంప్ ల నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పేర్ని కష్ణమూర్తి మాట్లాడుతూ సంక్షేమం తో పాటు అభివద్ధిని చేస్తూ ప్రజల వద్ద మెప్పు పొందుతున్న వైస్సార్సీపీ ని ఎదుర్కొలేక ప్రతిపక్షాలు ముకుమ్మడిగా వస్తున్నాయని అన్నారు. బూటకపు వాగ్దానాలతో వస్తున్న టీడీపీ నాయకులకు రానున్న ఎన్నికలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమలలో మండల కన్వీనర్ వాలిశెట్టి రవి శంకర్, ఇంచార్జి లు మట్టా మోహన నాంచారయ్య, సీతరామాపురం సర్పంచ్ కోటిలింగం, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపో నందు మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోను ద్వారా తెలపాలని కోరారు. ప్రయాణికులు 9959 225466 నెంబర్కు ఫోన్ చేసి తమ ప్రయాణ అవసరాలను తెలపాలని కోరారు.

చదువుతోపాటు పరిశుభ్రత నేర్పాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రాథమిక విద్యలో విద్యార్థు లకు చదువుతోపాటు ఆటలు, పరిశుభ్రత నేర్పాలని అంగన్వాడి సూపర్వైజర్ ఉష అన్నారు. సోమవారం మండలంలోని గుర్రాలంక పాఠశాల వద్ద అంగనవాడి క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అమీనాపురం, వీరంకి, పమిడ ముక్కల అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థుల హాజరు తగ్గకుండా చూడాలని, క్రమం తప్పకుండా విద్యాబోధన చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో షహనా, విజయనిర్మల, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఆర్యుబిలు ప్రారంభం

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్: ప్రమాద నివారణతో పాటు గ్రామస్తుల సౌకర్యార్థం బాపులపాడు మండలం కోడూరుపాడులో నిర్మించిన రైల్వే అండర్పాస్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్గా సోమవారం మధ్యాహ్నం ప్రారంభించారు. విజయవాడ- విశాఖపట్నం సెక్షన్లో ఎల్సీ నెం. 330 లెవల్ క్రాసింగ్ వద్ద అమత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా నిర్మించిన అండర్పాస్ను కేంద్ర రైల్వేశాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో జాతికి అంకితం చేశారు. ఏడీఈ, ఏలూరు, సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలాపన చేసిన విద్యార్థులకు, వికసిత్ భారత్లో వికసిత్ రైల్వేస్ అనే అంశంపై వ్యాసరచన, వకత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ఎంపీపీ యరగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, వైస్ ఎంపీపీ చందు రమాదేవి అందజేసి అభినందించారు. అండర్పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తమ అధినేత, ముఖ్యమంత్రి జగన్ ఫోటో లేదని వైసీపీ నేతలతో పాటు ఎంపీపీ అలిగి కార్యక్రమం మధ్యలో వేదిక దిగి వెళ్లిపోవడం సర్వత్రా విమర్శలకు దారితీసింది. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** అత్యాధునిక హంగులతో రైల్వే స్టేషన్లు అభివద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్లతో రైల్వే ముఖచిత్రం మారుతుందని విజయవాడ రైల్వే డివిజన్ ఏడిఎంఎం టీ దేవేంద్ర స్వామి అన్నారు. అమతభారత్ స్టేషన్ పథకంలో భాగంగా విజయవాడ- విశాఖ రైల్వే రూటులో ఉంగుటూరు మండలం తేలప్రోలు శివారు కొత్తూరు లెవెల్ క్రాసింగ్ గేట్ నెంబర్ 328 వద్ద రూ .6.71 కోట్లతో నూతనంగా అండర్ పాస్ బ్రిడ్జి ప్రారంభించారు. ఎంపీపీ వడ్లమూడి సరోజిని, తేలప్రోలు సర్పంచి లాంధిబోరా, ఎంపీటీసీ టీ వాణి తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్లో పాల్గొన్న నాయకులు, అధికారులు

అత్యాచారం కేసులో వ్యక్తికి పదేళ్ల జైలు

మచిలీపట్నం : ఇనకుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో 2014 సంవత్సరంలో నమోదైన అత్యాచారం కేసులో ముద్దాయికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5000 జరిమానాను అలాగే వరకట్నం కేసులో మరో ముద్దాయికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, 5000 రూపాయలు జరిమానాను మచిలీపట్నంలోని 9వ న్యాయస్థానం న్యాయమూర్తి సుజాత విధించారు. వివరాల్లోకి వెళితే బందర్ సబ్ డివిజన్ పరిధిలోని ఇనకుదురు పోలీస్ స్టేషన్లో 2014లో నమోదైన అత్యాచారం కేసులో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరస్తుడైన కాటూరి వెంకట నాగేశ్వరరావుకు పది సంవత్సరాల జైలు శిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. అలాగే వరకట్న వేధింపులు చేసినందుకుగాను చిలక నాగరాజుపై కూడా నేరం రుజువుకావడంతో జైలు శిక్ష, జరిమానా విధించారు. ఈ కేసులో నేరస్తునికి చట్ట ప్రకారం శిక్ష పడడానికి కషి చేసిన ఇనకుదురు ఇన్స్పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్ను, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

కేబుల్ ఆపరేటర్ల ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ: న్యాయమైన కేబుల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నగరంలోని కేబుల్ ఆపరేటర్లు సోమవారం ధర్నా చౌక్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎపిఎస్‌ఎఫ్‌ఎల్ ఛైర్మన్ పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ...కేబుల్ అపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం వస్తుందని అన్నారు. పోల్ టాక్స్ కారణంగా కేబుల్ అపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు . ఇప్పటికే వారి సమస్యల ను ప్రభుత్వం దష్టి కి తీసుకునివెళ్లడం .... సమస్య పరిష్కరం కోసం ఓ కమిటిని వేయడం జరిగిందన్నారు . సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ను నేరవేర్చుతారని స్పష్టం చేశారు .విద్యుత్ పోల్ రెంటల్ చార్జీల జీఓ రద్దు చేయాలని, కేబుల్ ఆపరేటర్లు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం అధ్వర్యంలో విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ నందు మాహా సభ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి కేబుల్ అపరేటర్లు పాల్గొన్నారు. ప్రభుత్వం తరుపు నుండి ఏపిఎస్‌ఎఫ్‌ఎల్ ఛైర్మన్ పూనూరు గౌతం రెడ్డి, మాజీ మంత్రి పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ పాల్గొని సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాకరిస్తామని పెర్కొన్నారు. అనంతరం గౌతం రెడ్డి మాట్లాడుతూ కేబుల్ అపరేటర్లు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతమని అన్నారు . పోల్ టాక్స్ రద్దు, కేబుల్ రంగాన్ని ఒక ఇండస్ట్రీ గా గుర్తించాలని , ఎస్వీబిసి చానల్ ను ప్రసారం చేస్తున్న వారికి ఉచితంగా శ్రీవారి దర్శనం కల్పించాలని కేబుల్ అపరేటర్ల సంక్షేమ సంఘం కోరుతుందని చెప్పారు. గతంలో కేబుల్ అపరేటర్ల కు మంచి ఆదాయ వనరులు ఉండేవి కాని పస్తుతం ఆ పరిస్థతులు లేవని చెప్పారు. అనేక ఇబ్బందులతో కేబుల్ రంగం కుదేలు అవుతుందని అవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికే పలు ధపాలుగా ప్రభుత్వం దృష్టికి, సిఎం జగన్మోహన్ రెడ్డి దగ్గరకు కేబుల్ అపరేటర్ల సమస్యలను తీసుకుని వెళ్లడం జరిగిందని అన్నారు. పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, కోడాలి నాని, పేర్ని నాని, ప్రభుత్వ అధికారులతో కలిపి ఒక కమిటి వేశారని గుర్తు చేశారు. కేబుల్ రంగం మీద పూర్తి అవగాహన ఉన్న ముఖ్యమంత్రి మంచి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అనంతరం మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కేబుల్ అపరేటర్ల పై గత ప్రభుత్వ హయంలో పోల్ టాక్స్ భారం వేయడం జరిగిందని చెప్పారు. ధర్నా చౌక్ లో కేబుల్ అపరేటర్లు నిర్వహిస్తున్న సభకు వెళ్లి ప్రభుత్వం తరుపు నుండి వెళ్లాలని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణా రెడ్డి సూచించారని తెలిపారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం నేతలు అందజేసిన వినతి పత్రాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకుని సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని హామి ఇచ్చారు. సానుకులంగానే ప్రభుత్వం నుండి నిర్ణయం వస్తుందని చెప్పారు . ఇచ్చిన మాట ను నిలబెట్టుకునే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం పోల్ టాక్స్ రద్దు ఇతర సమస్యలను పరిష్కారం చేస్తారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ వర్కింగ్ ప్రసిడెంట్ కృష్ణారెడ్డి, వైస్ ప్రసిడెంట్ లు సన్యాసి నాయుడు, ఉదయ బాస్కర్ కుమార్ నరసింహా, కేబుల్ అపరేటర్లు, ఎంఎస్వో లు తదితరులు పాల్గొన్నారు.

వెలంపల్లి, గౌతంరెడ్డిలకు వినతిపత్రం అందజేస్తున్న కేబుల్ ఆపరేటర్లు

ఏషియా కప్ ఆర్చరీలో ధీరజ్‌కు స్వర్ణం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: బాగ్దాద్‌లో జరుగుతున్న ఏషియా ఆర్చరీ కప్ స్టేజ్ -1లో చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమిలో

శిక్షణ పొందిన రికర్వు ఆర్చరీ విభాగంలో బొమ్మదేవర ధీరజ్ మూడు బంగారు పతకాలు సాధించారని ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్చరీ రికర్వు పురుషుల విభాగంలో వ్యక్తిగత బంగారు పతకం, రికర్వు మెన్ టీమ్‌లో బంగారు పతకం, రికర్వు మిక్స్‌డ్ టీమ్‌లో బంగారు పతకం సాధించాడని తెలిపారు. 2006లో విలువిద్యలో శిక్షణ చేరిన బొమ్మదేవర ధీరజ్ గత 18 సంవత్సరాలుగా అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలో ప్రథమ ర్యాంకర్‌గా కొనసాగుతున్నాడని తెలిపారు. పారిస్ ఒలింపిక్స్‌లో కూడా పాల్గొనేందుకు అర్హత సాధించాడని తెలిపారు. 2023 ఏషియన్ గేమ్స్‌లో దేశానికి రజత పతకం అందించి జాతీయ ఛాంపియన్‌గా, దేశంలో నెంబర్‌వన్ ర్యాంకర్‌గా నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు, నగర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మేడారం సమ్మక్క సారక్క జాతరకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన వత్సవాయి మండలంలో చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన పిడిమర్తి వీరబాబు (45) మేడారం జాతరకు వెళ్ళారు. జాతర ముగించుకుని సోమవారం తిరిగి ఆటోలో మొత్తం 9 మంది వస్తుండగా వత్సవాయి మండలం పాత వేమవరం వద్ద ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో వీరబాబుకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మిగతా వారికి గాయాలయ్యాయి.

ఘనంగా జాతీయ ఓరల్ పాథాలజీ డే

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నిమ్రా దంత వైద్య కళాశాలలో సోమవారం జాతీయ ఓరల్ పాథాలజీడే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిం చారు. క్విజ్, సోప్ కార్వింగ్, పెయింటింగ్, పోస్టర్ ప్రెజెంటేషన్, మొదలగు పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాహిత్య బహు మతులు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి శరీర భాగంలో దంతాలు అతి ముఖ్యమైనవి అని వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ కాపాడు కోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ రామానంద, డాక్టర్ సమేహ, డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ పద్మిని, డాక్టర్ నీతిక పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ లాప్టాప్ లను ఉచితంగా పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ హాలులో ప్రభుత్వం తరఫున విద్యార్థులకు రూ.1.05 లక్షల విలువైన లాప్టాప్‌లను అందించారు.ఆంధ్ర లయోలా కళాశాలలో ఎంబీఏ విద్యను అభ్యసిస్తున్న దాసి సుమంత్, బిఎస్సి విద్యార్థిని చిన్నాల మేఘన, మడోనా కళాశాలలో చదువుతున్న గూడవల్లి రవితేజకు ఒక్కొక్కరికి రూ.35 వేలు విలువచేసే లాప్టాప్ లను అందజేశారు.

స్పందనకు 91 ఫిర్యాదులు : డిసిపి

అర్జీలు స్వీకరిస్తున్న డిసిపి

ప్రజాశక్తి-విజయవాడ: డిసిపి రూరల్ కంచి శ్రీనివాసరావు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా బాధితులతో మాట్లాడటంతో పాట వికలాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 23 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 16 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి 9 ఫిర్యాదులు, వివాదాలకు సంబందించి 3 ఫిర్యాదులు, ఇంటి అద్దెకు సంబంధించినవి 5 ఫిర్యాదులు, దొంగతనంకు సంబంధించినవి 2 ఫిర్యాదులు, సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించినవి 1 ఫిర్యాదు మరియు ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు అందగా, మొత్తం 91 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎంపి

ప్రజాశక్తి-విజయవాడ:

మెప్మా సహకారంతో పూజిత మహిళా సొసైటీ ఆఫ్ డెవలప్మెంట్ సంస్థ కింద సుమారు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన వంద మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్సీ రుహుల్లా, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మెప్మా ఎండి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల సంక్షేమం కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలుగా కషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల అభివద్ధి కోసం కూడా అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసిన వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. మహిళలు స్వశక్తితో ఎదగాలన్న ఉద్దేశంతో మెప్మా వంటి సంస్థల సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకల విద్యాధరరావు, విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు పూజిత మహిళా సొసైటీ అఫ్ డెవలప్మెంట్ సంస్థ చైర్ పర్సన్ ఎర్రబోతుల కోటేశ్వరి, వైసీపీ నేతలు ఉమ్మడి వెంకట్ రావు, పెనుమత్స సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎంపి నాని

గెలాక్సీ నూతన పరికరాలు విడుదల

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో గెలాక్సీ ఎస్23 పరికరాలను విడుదల చేసినట్లు శాంసంగ్ షోరూమ్ మేనేజర్ కె.సుబ్బారావు తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో నూతన పరికరాల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్లలో ఎప్పటికపుడు నూతన ఉత్పత్తులను అందిస్తున్న శాంసంగ్ గెలాక్సీ సెగ్మెంట్‌లో ఏఐ ఫీచర్లతో కూడిన పరికాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. గెలాక్సీ ఎస్23 సిరీస్, ఎస్ఈ జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్5, టాబ్ఎస్9 సిరీస్‌లో నూతన ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రానున్న కాలంలో ఏఐ మొబైల్ వినియోగదారుల కోసం నూతన పరికరాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

23 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ

నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 23 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి విజయ్ కుమార్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.